జిల్లా అభివృద్ధికి కృషి

- మూడు మండలాల అభివృద్ధికి రూ.75కోట్లు
- కేసముద్రానికి డిగ్రీ కాలేజీ మంజూరు
- ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి
- కేసముద్రం టు వేములవాడ, భద్రాచలం బస్సు సర్వీసులు ప్రారంభం
- స్వగ్రామంలో తండ్రి, అన్న విగ్రహాల ఆవిష్కరణ

కేసముద్రం, జూలై 3: జిల్లా అభివృద్ధికి కృషిచేస్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి వేములవాడకు, భద్రాచలం వెళ్లే బస్సు సర్వీసులను ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్, డీసీసీ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కేసముద్రం, గూడూరు, నెల్లికుదురు మండలాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.75కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. కేసముద్రంలో డిగ్రీ కళాశాల మంజూరు చేశామని, శాశ్వత భవనం నిర్మించే వరకు ఈ విద్యాసంవత్సరం నుంచే తరగతులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతాయని తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సబ్‌స్టేషన్ తండా తాజామాజీ సర్పంచ్ గుగులోత్ వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

జెండా ఊపి బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న వేం నరేందర్‌రెడ్డి

తండ్రి, అన్న విగ్రహాల ఆవిష్కరణ

ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి స్వగ్రామం అర్పనపల్లిలో తండ్రి వేం కృష్ణారెడ్డి, సోదరుడు, మాజీ జడ్పీటీసీ వేం పురుషోత్తంరెడ్డి విగ్రహాలను ఆవిష్కరించారు. విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వద్దిరాజు కిషన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రావుల మురళి, పీసీసీ సభ్యులు దస్రూనాయక్, బండారు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, పార్టీ ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, మాజీ సర్పంచ్‌లు బట్టు శ్రీను, ముదిగిరి సాంబయ్య పాల్గొన్నారు.

పచ్చదనం కోసం మొక్కలు నాటాలి

దంతాలపల్లి, జూలై 3: పచ్చదనాన్ని పెంచేందుకు మొక్కలు నాటి సంరక్షించాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. వన మహోత్సవంలో బుధవారం మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. వంటచేస్తుండగా కూర పరిశీలించారు. నిర్వాహకులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, నిర్లక్షం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ కార్యకర్తల నుంచి ఎమ్మెల్యే సమక్షంలో రూ.లక్షా20వేల విరాళాలు సేకరించి పాఠశాల అభివృద్ధి కోసం హెచ్ఎంకు అందజేశారు. దంతాలపల్లి ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించారు. డీఎంతో మాట్లాడి ప్రయాణికులకు బస్టాండ్ వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అనంతరం ఆర్టీసీ సిబ్బందితో కలిసి బస్టాండ్‌లో మొక్కలు నాటారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో వివేక్‌రామ్, ఎంఈవో రాము, జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాము, పాఠశాల హెచ్ఎం వేణుమాధవ్‌రెడ్డి, భట్టునాయక్, లింగారెడ్డి, బాలాజీ, సతీశ్, యాకన్న, గిరివాణి, ఉదయ్ పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సాధారణ సమావేశం

తొర్రూరు, జూలై 3: తొర్రూరు మున్సిపల్ కార్యాలయంలో గురువారం సాధారణ సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి.శాంతికుమార్ తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన ఎక్స్ అఫీషియో మెంబర్, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. ఉదయం 9.30గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు హాజరు కావాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

CHANGE OF NAME

★I, BINGI BHAGYALAKSHMI (Old Name), W/O. GUNDU KAMESHWAR, R/O. H.No. 11-23-250, L.B.Nagar, Adarsha Veedhi, Warangal. That have changed my name as GUNDU BHAGYALAXMI (New Name), W/O. GUNDU KAMESHWAR.
NTW-0405

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ॥ తరి పొలము, 10ఎ॥ రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం॥, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323325

PLOT FOR SALE

★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323326

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

తొర్రూరు : ఎంపీపీలు, ఎంపీటీసీలను సత్కరిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఝాన్సీరెడ్డి

నెల్లికుదురు: ఎంపీపీ మాధవి, ఎంపీటీసీలు, మండల కో ఆప్షన్ సభ్యుడు

కేసముద్రం: వీడ్కోలు సభలో పాల్గొన్న ఎంపీటీసీలు

ప్రజల మనసుల్లో నిలవాలి

- విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్
- ఎంపీపీ, ఎంపీటీసీలకు ఘన సన్మానం

నర్సింహులపేట/మరిపెడ, జూలై 3: ప్రజాప్రతినిధులు ఐదేళ్ల పదవీ కాలంలో ప్రజల మనసుల్లో నిలిచేలా పనిచేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. నర్సింహులపేట, మరిపెడ మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం ముగింపు సన్మాన సభ జరిగింది. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీ గణన తర్వాత డిసెంబర్ లేదా జనవరిలో స్థానిక ఎన్నికలు రావచ్చని, అప్పటివరకు గ్రామాల్లో అధికారులు సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉన్నందున అధికారులు ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో సమస్యలను ప్రత్యేకంగా దృష్టిసారించి పరిష్కరించాలని సూచించారు. నర్సింహులపేటలో ఎంపీపీ టేకుల సుశీల, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, ఎంపీటీసీలు జినుకల అనురాధ, అజ్మీరా నాయకి, పాతూరి మధురెడ్డి, అనిల్, కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషాను సన్మానించారు. పీఏసీఎస్ సంపెట రాము, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో శ్రీను, ఎంపీవో సోంలాల్, రమేశ్, యాదగిరెడ్డి, సోమిరెడ్డి పాల్గొన్నారు. కాగా, బాసుతండా గ్రామ పంచాయతీ పరిధి మంగళితండా పాఠశాలకు కాల్వ పక్కన బాట సక్రమంగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హెచ్ఎం నరేశ్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. తహసీల్దార్, ఎంపీడీవో పరిశీలించి బాట ఏర్పాటు చేయాలని సూచించారు. గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మండల నాయకులు గుండగాని వెంకన్న, చిర్ర సతీశ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. మరిపెడలో ఎంపీపీ గుగులోత్ అరుణరాంబాబు, వైస్ ఎంపీపీ గాదే అశోక్‌రెడ్డి, ఎంపీటీసీలను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు రిజర్వేషన్ల వల్ల మరిపెడలో పలువురు గిరిజన మహిళలకు అవకాశం వచ్చిందన్నారు. మరిపెడలో సబ్ కోర్టు, వంద పడకల ఆస్పత్రి నిర్మాణం, వ్యవసాయ మార్కెట్, మరిపెడను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు సీఎంకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. జడ్పీటీసీ తేజావత్ శారద రవీంద్రనాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ సింధూ రకుమారి, అధికారులు పాల్గొన్నారు.


నర్సింహులపేట: ఎంపీపీ సుశీలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రామచంద్రునాయక్

ఎంపీపీలు, ఎంపీటీసీలకు ఎమ్మెల్యే సన్మానం

తొర్రూరు: పదవీ కాలం పూర్తి చేసుకున్న పాలకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాల కాంగ్రెస్ ఎంపీపీలు, ఎంపీటీసీలను ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి బుధవాం సన్మానించారు. పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న తొర్రూరు, పెద్దవంగర మండలాలకు చెందిన ఎంపీపీ, ఎంపీటీసీలను తొర్రూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి సత్కరించారు. ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎంపీటీసీల సేవలు మరువలేనివి

నెల్లికుదురు: ఎంపీటీసీల సేవలు మరువలేనివని ఎంపీడీవో బాలరాజు అన్నారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీలు ఐదేళ్లుగా ప్రజలకు అందించిన సేవలను వివరించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఎంపీటీసీలు గ్రామాల్లో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఎంపీపీ ఎర్రబెల్లి మాధవీ నవీన్‌రావు మాట్లాడుతూ తనకు సహకరించిన ఎంపీటీసీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ, ఎంపీటీసీ, మండల కో ఆప్షన్ సభ్యులను కార్యాలయ సిబ్బందితో పలువురు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేశ్, ఎంపీడీవో బాలరాజు, తహసీల్దార్ రాజు, ఎర్రబెల్లిగూడెం సొసైటీ చైర్మన్ దేవేందర్‌రావు, ఎంపీవో పార్థసారథి, పదవీ వీడ్కోలు పొందుతున్న మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ రెహమాన్, ఎంపీటీసీలు, మండల వ్యవసాయ అధికారి నెల కుర్తి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

కేసముద్రం: పదవిలో లేకున్నా ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. ఎంపీటీసీల పదవీ విరమణ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఎంపీటీసీలను సన్మానించారు. ఎంపీపీ ఓలం చంద్రమోహన్, ఎంపీడీవో రవికుమార్, ఎంపీటీసీలు దుబ్బాలకు వెంకన్న, సట్ల వెంకన్న, ధరావత్ రవి, ఆగే మంజుల, అబ్బటి లక్ష్మీ, కొమ్ము స్వాతి, పింగిలి రజిత, మాలోత్ మంజుల, రజిత, చందు పాల్గొన్నారు.

మరిపెడలో ఎంపీపీ దంపతులు అరుణ, రాంబాబులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్


గూడూరు : సన్మానం పొందిన ఎంపీపీ, ఎంపీటీసీలు

ఎంపీటీసీలకు ఆత్మీయ సన్మానం

గూడూరు: పదవీ కాలం ముగియడంతో ఎంపీపీ, ఎంపీటీసీలను బుధవారం ఆత్మీయంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఎంపీపీ బానోత్ సుజాత తన పదవీ కాలంలో చేసిన పనులు వివరించి, తనకు ఎంపీపీగా అవకాశం ఇచ్చి సహకరించిన మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, పీఏసీఎస్ చైర్మన్ చల్లా లింగారెడ్డి, ఖాసీం, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సభ్యులు కూడా తాము చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఎంపీడీవో వీరస్వామి, తహసీల్దార్ శ్వేత, ఎంపీవో చంద్రమోహన్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఖాసీం, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు వేం వాసుదేవారెడ్డి, ఎంపీటీసీలు కత్తి స్వామి, బోడ కిషన్, నూకల రాధిక, దేశిడి రమ, గుర్రం కవిత, స్వాతి, ప్రవళ్లిక పాల్గొన్నారు.

వేర్వేరుగా చికిత్సపొందుతూ ఇద్దరు యువకులు మృతి

నర్సింహులపేట/దంతాలపల్లి, జూలై 3: వేర్వేరుగా చికిత్సపొందుతున్న ఇద్దరు యువకులు బుధవారం మృతిచెందారు. స్థానికుల కథనం ప్రకారం.. నర్సింహులపేట మండలం రామన్నగూడెంకు చెందిన బోగోజు శ్రవణ్‌కుమార్(25) స్నేహితులతో కలిసి గత నెల 10న బర్త్ డే వేడుకలు జరుకున్నాడు. ఆ తర్వాత కల్లు తాగాడు. వారం రోజుల తర్వాత జ్వరం రావడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. చికిత్సపొందుతూ బుధవారం మృతిచెందాడు. స్నేహితులు ఎస్‌కే రహీం, ఉపేంద్రచారి ఆరోగ్యం కూడా బాగా లేకపోవడంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఎస్సై సతీష్‌ను వివరణ కోరగా ఫిర్యాదు అందలేదని తెలిపారు. కాగా, దంతాలపల్లి మండలం రేపోణికి చెందిన సాదు సంజయ్‌రెడ్డి హైదరాబాద్‌లో బీటెక్ సెకండియర్ చదువుతున్నాడు. కొన్ని రోజులుగా ఇంటి వద్ద ఉంటున్న అతడు గత నెల 30న వాంతులు చేసుకుంటూ కనిపించాడు. తల్లి అడగ్గా ఇంట్లోని డబ్బులు సొంత ఖర్చులకు వాడుకున్నానని, ఏమైనా అంటారేమోనని పురుగులమందు తాగినట్లు చెప్పాడు. హనుమకొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా చికిత్సపొందు తూ మృతిచెందాడు. తండ్రి సాయిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ఇసుక ట్రాక్టర్

దంతాలపల్లి, జూలై 3: మండలంలోని పెద్దముప్పారంలో ఇసుక దందా జోరుగా సాగుతోంది. రాత్రి ట్రాక్టర్లతో పాలేరు వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. మంగళవారం రాత్రి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో స్తంభం విరిగి పడింది. ఈ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు స్పందించి ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విరిగిన విద్యుత్ స్తంభం

మెరుగైన వైద్యసేవలు అందించాలి

బయ్యారం, జూలై 3: ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం జడ్పీ బాలుర పాఠశాల వనమహోత్సవంలో జడ్పీ చైర్‌పర్సన్ బిందుతో కలిసి మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఏజెన్సీ గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. జగ్గుతండాలో రూ.20లక్షలతో నిర్మించిన జీపీ భవనాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో రైతు భరోసా అభిప్రాయాల సేకరణకు ఎమ్మెల్యే పాల్గొన్నారు. రైతులు 5 ఎకరాలలోపు వారికే రైతుభరోసా ఇవ్వాలని సూచించారు. మరికొందరు 10 ఎకరాల్లోపు వారికి ఇవ్వాలన్నారు. సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీలు శైలజారెడ్డి, కుమారి, డైరెక్టర్లు ప్రభాకర్‌రెడ్డి, శ్రీను, భిక్షం పాల్గొన్నారు.

రోగితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కనకయ్య

ఉత్తమ ఫలితాలు సాధించాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 3 : ఈ విద్యా సంవత్సరం పదో తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. బుధవారం మండలంలోని శనిగపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు లేకుండా తొలగించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

గార్ల: ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పుస్తకాలు, యూనిఫామ్స్, స్కూల్ ఫీజ్ అధికంగా వసూళ్లు చేస్తున్నాయని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా హరినాయక్ బుధవారం మహబూబాబాద్ డీఈవో రామారావుకు వినతిపత్రం అందజేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలపై కఠినచర్యలు తీసుకొని, గుర్తింపు రద్దు చేయాలని కోరారు. గిరిజన సంఘం నాయకులు వెంకన్న, శ్రీను, సాయి కుమార్, రమేశ్ పాల్గొన్నారు.

ఇసుక వేలం

దంతాలపల్లి, జూలై 3: మండలంలోని పెద్దముప్పారం శివారు వ్యవసాయ భూమిలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌లను రెవెన్యూ అధికారులు, పోలీసులు సీజ్ చేశారు. ఆ ఇసుకను బుధవారం వేలం నిర్వహించారు. గ్రామ శివారులో 21 ట్రిప్పుల ఇసుక వేలంలో ఆరుగురు పాల్గొనగా రూ.51వేలకు మహేశ్ దక్కించుకున్నట్లు ఆర్ఐ నజీముద్దిన్ తెలిపారు.

రైతుల అభిప్రాయాల సేకరణ

గార్ల/కొత్తగూడ, జూలై 3: రైతు భరోసా పథకంపై బుధవారం గార్ల మండల కేంద్రంలోని వర్తక సంఘం భవనంలో, కొత్తగూడ మండలం పోగుళ్లపల్లి రైతువేదికలో రైతుల అభిప్రాయాలు సేకరించారు. ఈ పథకం కింద ఎకరానికి రూ.15వేలు ఇవ్వాలని, రూ.2లక్షల రుణమాఫీ వెంటనే చేపట్టాలని, కౌలు రైతుకు కూడా రైతు భరోసా పథకం వర్తింపజేయాలని కోరారు. గార్ల పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఎంపీపీ నాగరాజు, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్‌లాల్, పీఏసీఎస్ డైరెక్టర్ లక్ష్మణ్‌నాయక్, కొత్తగూడ మండల వ్యవసాయాధికారి ఉదయ్, పీఏసీఎస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి, సంఘం డైరెక్టర్లు నారాయణరెడ్డి, మొగిలి, యాకయ్య, సమ్మయ్య, జంపయ్య, కొంరెల్లి, సీఈవో వెంకన్న, ఏఈవోలు రాజు, యశ్వంత్ పాల్గొన్నారు.

ఉద్యోగరీత్యా బదిలీలు సహజం

పెద్దవంగర, జూలై 3: ఉద్యోగరీత్యా బదిలీలు సహజమని, అంకితభావంతో పనిచేస్తేనే ఎక్కడైనా గుర్తింపు ఉంటుందని గ్రామ ప్రత్యేకాధికారి శేషవల్లి, కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పోచారం ప్రభుత్వ పాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న సీహెచ్.లావణ్యను సన్మానించి వీడ్కోలు పలికారు. బదిలీపై వెళ్తుడటంతో పాఠశాల విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. పాఠశాలకు బదిలీపై వచ్చిన కె.బాలరాజుకు స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు మురళి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు సునిత పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

మరిపెడ, జూలై 3: మండలంలోని తానంచర్ల శివారు ఆముదాలగడ్డ తండాకు చెందిన బదావత్ అనూష(20) బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై సంతోష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆమెకు, తండాకు చెందిన భూక్య సురేష్‌కు రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం జరిగింది. కొంతకాలం తర్వాత గొడవలు జరగ్గా పెద్దమనుషులు పలుమార్లు సర్దిచెప్పారు. సురేష్ వేధింపులు పెరగడంతో తాళలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సూసైడ్ నోట్‌లో పేర్కొంది. కాగా సురేష్‌కు పదేళ్ల క్రితం మొదటి వివాహమైంది. మృతురాలి తల్లిదండ్రులు బాదావత్ కోట్యా, పార్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

చిన్నగూడూరు, జూలై 3: డబుల్ బెడ్రూం ఇల్లు ఇప్పిస్తానంటే ఏడాదిన్నర క్రితం డబ్బులు ఇవ్వగా, ఇప్పటివరకు ఇల్లు ఇవ్వలేదని మండల కేంద్రానికి చెందిన గాడిపెల్లి లక్ష్మి బుధవారం పోలీస్‌స్టేషన్‌లో స్థానిక నాయకుడిపై ఫిర్యాదు చేసింది. కుమారుడు శ్రీశైలం పేర డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని ఓ నాయకుడికి రూ.1లక్షా 65వేలు ఇవ్వగా, ఇల్లు కానీ, డబ్బులు తిరిగి ఇవ్వడం చేయలేదని పేర్కొంది. తనకు డబ్బులు ఇప్పించాలని వేడుకున్నట్లు తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే మండల కేంద్రంలో డబుల్‌బెడ్రూం ఇళ్ల బాధితులతో మాట్లాడి నిరుపేదలకే ఇళ్లు మంజూరు చేస్తానని, మధ్యవర్తులకు ఇచ్చిన డబ్బులను బాధితులే వసూలు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించినట్లు తెలిపింది.

నేడు రక్తదాన శిబిరం

తొర్రూరు, జూలై 3: బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజనకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బర్త్ డే పురస్కరించుకుని గురువారం రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్ ఆవరణలో రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అన్ని గ్రామాల బీఆర్ఎస్ బాధ్యులు, ప్రజాప్రతినిధులు, దయాకర్‌రావు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

కాలనీలో సెల్ టవర్ ఏర్పాటు చేయొద్దు

మహబూబాబాద్ రూరల్, జూలై 3 : పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో ప్రైవేట్ సెల్ టవర్ ఏర్పాటు చేయొద్దని కోరుతూ స్థానికులు బుధవారం అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోకు వినతిపత్రం అందజేశారు. ఇళ్ల మధ్యలో సెల్ టవర్ ఏర్పాటు చేయడం వల్ల రేడియేషన్‌తో పిల్లలు, వృద్ధులకు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ వంటివి వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. కాలనీవాసులు మనోజ్‌కుమార్, చందు, ఎస్ఎన్ రెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

ట్రంకు తండాలో తాగునీటి కష్టాలు

డోర్నకల్, జూలై 3: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు ట్రంకు తండా వాసులకు తాగునీటి కష్టాలు వచ్చాయి. మిషన్ భగీరథ పైపులైన్ పగిలిపోవడంతోపాటు బోరు మోటర్ పాడైపోవడంతో తండా వాసులు ఇబ్బందులు పడుతున్నారు. మూడు రోజులుగా తాగునీరు సరఫరా కాకపోవడంతో మున్సిపాలిటీ ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందిస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు, పాలకవర్గం స్పందించి వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లికుదురు, జూలై 3: మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ ఇంగ్లిష్, బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. ఈనెల 5, 6 తేదీల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 7న దరఖాస్తులను పరి